

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
పోలవరం(రంపచోడవరం)జిల్లా

గురువారం,5 మార్చి 2026 | 8 పేజీలు



## ఆపరేషన్ చెక్‌పోస్ట్

# అక్రమాలకు కలెక్టర్ 'చెక్'

## పోర్టు సరిహద్దుల్లో ఉక్కుపాదం!



నిక్కచ్చి పాలన..
పారదర్శకతకు నిదర్శనం..
కలెక్టర్ షణ్మోహన్



Ref.V1/CS/119/2024, Dated: .02.2026

O/o the District Collector,
Kakinada District.

Proceedings of the Collector & District Magistrate, Kakinada District, Kakinada
Present: Sri S. Shan Mohan, I.A.S.,

Sub: Civil Supplies – Kakinada District – Three (3) Check Posts established at Port area – Prevention of diversion and recycling of PDS Rice and also export to other countries – Drafting of staff to check post duties from 17.02.2026 to 02.03.2026 (2 Weeks) – Orders – Issued.

ORDER

The District Administration has demonstrated its sincere commitment to prevent illegal transportation / export of PDS Rice from Kakinada Port. Meetings were conducted with the Superintendent of Police, Joint Collector, Civil Supplies, Customs, Port and Revenue officials & all stakeholders of Kakinada Port and discussed about prevention of illegal diversion of PDS rice. To curb this menace, 03 (three) Integrated Check Posts have been established at Port area to operate in 24/7. The following are the details of check posts:

In-Gate Check Posts:

1. Near Bombay Kata, Port Area, Kakinada.
2. Near Shakti Gas-Port Area, Kakinada (Previously out gate).
3. Nea Kakinada Deep Water Port area, KSPL Gate No.2, Kakinada.

Check Post/Duty timings:

In view of the above, the following staff and Technical Assistants of APSCSCL are hereby drafted to Check Post duties from 17.02.2026 to 02.03.2026 (2 Weeks)

అధికారులకు దిశానిర్దేశం చేస్తూ
జిల్లా కలెక్టర్ షాన్మోహన్ జారీ చేసిన కీలక ఉత్తర్వులు

కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తనదైన శైలిలో పాలనను పరుగులు పెట్టిస్తూ అక్రమార్కుల గుండెల్లో నిద్రపోతున్నారు. వ్యవస్థలోని లోపాలను గుర్తించి వాటిని నిర్దాక్షిణ్యంగా సరిదిద్దడంలో ఆయన చూపుతున్న చొరవ అద్భుతం. ముఖ్యంగా పోర్ట్ సరిహద్దుల్లో నిఘాను పటిష్టం చేస్తూ ఆయన జారీ చేసిన ఆదేశాలు జిల్లాలో సరికొత్త పారదర్శకతకు నాంది పలికాయి. రాజీలేని పోరాటంతో, అవినీతి రహిత పాలనను ప్రజలకు చేరువ చేస్తూ కలెక్టర్ తీసుకుంటున్న ఈ నిర్ణయాలు ఇప్పుడు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి.

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పరిపాలన ఇప్పుడు కాకినాడ జిల్లాలో ఒకనూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది.క్షేత్రస్థాయి సమస్యలపై ఆయనకున్న పట్టు, నిక్కచ్చిగా నిర్ణయాలు తీసుకునే తీరు సామాన్య ప్రజల్లో భరోసాను కల్పిస్తోంది. కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా,వ్యవస్థలోని లోపాలను గుర్తించి వాటిని సరిదిద్దడంలో ఆయన చూపుతున్న చొరవ అద్భుతం. పారదర్శకతను ప్రాణవాయువుగా మార్చుకుని,అవినీతి రహితపాలనను అందిస్తూ, క్లిష్టసమయాల్లో కూడామొక్కవోని ధైర్యంతో జిల్లాను ప్రగతిపథంలో

- తరువాయి 2లో..




పోర్టు సరిహద్దుల్లో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై
కలెక్టర్ ఆదేశాలతో ఉక్కుపాదం

## "సహజ వ్యవసాయానికి జిల్లా పరిపాలన ప్రాధాన్యత

-కలెక్టరేట్‌లో అవగాహన
– శిక్షణా కార్యక్రమం నిర్వహణ- కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ PGRS మీటింగ్ హాల్, బొమ్మూరు నందు సహజ వ్యవసాయ ఉత్పత్తుల వినియోగం ద్వారా కలిగే ఆరోగ్య, పోషణ ప్రయోజనాలపై అవగాహన – శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు అనుబంధంగా పనిచేస్తున్న ాాజచీఖీ రైతు సాధికార సంస్థసమన్వయంతోఈకార్యక్రమంజరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ముఖ్య అతిథిగా హాజరై అధ్యక్షత వహించారు.

**-రసాయన వ్యవసాయానికి దూరంగా**

**– ఆరోగ్యకర జీవనానికి సహజ వ్యవసాయం**

ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి రసాయన వ్యవసాయం, పురుగు మందులు, యూరియా వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు, ముఖ్యంగా క్యాన్సర్ వంటి

- తరువాయి 2లో..



## కాకినాడ జిల్లా ఇన్ఛార్జ్ జేడీగా శ్రీధర్ బాధ్యతల స్వీకారం

– కలెక్టర్ షణ్మోహన్‌ను
మర్యాదపూర్వకంగా కలిసిన వైనం

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా పశుసంవర్ధక శాఖ ఇన్ఛార్జ్ జాయింట్ డైరెక్టర్‌గా డాక్టర్ వి.శ్రీధర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ప్రస్తుతంఆయనకాకినాడ పశుసంవర్ధకశాఖ పాలిక్లినిక్‌లో డిప్యూటీ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇన్ఛార్జ్ జేడీగా అదనపు బాధ్యతలు చేపట్టిన అనంతరం, ఆయన కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్‌ను మర్యాదపూర్వకంగా

- తరువాయి 2లో..

## రోడ్డు రవాణా సంస్థ అధికారులు,మెరుగైన పనితీరు కనపరచాలి

– జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్




**అమలాపురం,మేజర్‌న్యూస్ :** జిల్లా రోడ్డు రవాణా సంస్థ అధికారులు, వాహనదారులకు ప్రజలకు అందిస్తున్న సేవలలో నాణ్యత, పారద ర్శకత పెంచి వేగవంతమైన సేవల ద్వారా మెరుగైన పనితీరు కనపరచాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు.

బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రోడ్డు రవాణా సంస్థ, రావులపాలెం రామచంద్రపురం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ల కార్యాలయాల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల రిజిస్ట్రేషన్, లైసెన్స్ జారీ ప్రక్రియలు వేగవంతం చేస్తూ సకాలంలో పూర్తి చేయాలన్నారు. పెండింగ్ దరఖాస్తులను నిర్దిష్టగడువులో

- తరువాయి 2లో..

# పేదలకు ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

**– జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసాని, పేద కుటుంబాలు వైద్యంకోసం దరఖాస్తు చేసిన వెంటనే సీఎం నిధులు మంజూరు చేస్తున్నారని టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ కులమతాలకు, పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి సాయం మంజూరు అవుతుందని అన్నారు. 98మందికి రూ. 54 లక్షల 92 వేల రూపాయల సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరికి అనారోగ్య రుగ్మతలు వస్తున్నాయని కానీ వైద్యం చేయించుకోలేని పరిస్థితి ప్రతి ఒక్కరిలోనూ ఉందన్నారు. మీరు తీసుకోవడమే కాకుండా పదిమందికి ఈపథకం గురించి తెలియజేయాలని ఈ నియోజకవర్గాన్ని అన్ని రంగాలను అభివృద్ధి చేయడంలో టీడీపీ ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అడపా భరత్, కమ్మ, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కందుల



చిట్టిబాబు, జిల్లా కార్యాలయ కార్యదర్శి కోర్పు సాయి తేజ, మండల పార్టీ అధ్యక్షులు జీను మణి బాబు, వీరం రెడ్డి కాశి బాబు, పిల్ల చంటిబాబు, పుష్కర, సూరంపాలెం ప్రాజెక్టు కమిటీ చైర్మన్ లు అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు, టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, జిల్లా టిడిపి కార్యదర్శి చదరం చంటిబాబు, తరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ చెక్ పోస్ట్ ..అక్రమాలకు కలెక్టర్ 'చెక్'..

**మొదటిపేజి తరువాయి**

నడిపిస్తున్న ఆయన శైలి ఇతర అధికారులకు మార్గదర్శకంగా నిలుస్తోంది.

**నిఘా నీడలో పోర్టు సరిహద్దులు.. అంగుళం కూడా వదలొద్దు!**

సాధారణంగా చెక్ పోస్టులు అంటే కేవలం వాహనాల రాకపోకలను గమనించడమే అని భావించే వారికి భిన్నంగా, కలెక్టర్ షాన్మోహన్ జారీ చేసిన ఆదేశాల్లోని లోతు పరిశీలిస్తే వ్యవస్థలో సమూల మార్పు కనిపిస్తోంది.

**– గేట్ చెక్ పోస్టుల పటిష్టత:** ప్రతి చిన్న లూప్ హోల్‌ను మూసివేస్తూ, పోర్టు సరిహద్దు దాటే ప్రతి అడుగు రికార్డు కావాలని ఆయన ఆదేశించారు.

**– లైవ్ మానిటరింగ్:** కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించగలిగేలా, పకడ్బందీ నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు.

**సిబ్బందికి అల్టిమేటం.. నిర్లక్ష్యం వహిస్తే వేటే!**

చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహించే టెక్నికల్ అసిస్టెంట్లు, వారిని పరివేక్షించే సిబ్బంది, నిఘాధికారులు కేవలం హాజరుకే పరిమితం కాకుండా, ప్రతి కదలికను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎక్కడైనా పట్టు విడిచినా, లేదా అక్రమాలకు సహకరించినా సహించేది లేదని ఆయన ఇచ్చిన వార్నింగ్ క్షేత్రస్థాయిలో ప్రకంపనలు సృష్టిస్తోంది.

**ఈ ఆదేశాల అంతరార్థం ఏమిటి?**

కలెక్టర్ షాన్మోహన్ ఈ కఠిన నిర్ణయం వెనుక లోతైన ప్రణాళిక కనిపిస్తోంది.

**– అక్రమ రవాణాకు చెక్:** జిల్లా దాటి వెళ్లే వనరుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడం.

**– పారదర్శకత:** తనిఖీల్లో మనుషుల ప్రమేయంతో పాటు సాంకేతికతను జోడించి అవినీతికి తావు లేకుండా చేయడం.

**– శాంతి భద్రతలు:** చెక్ పోస్టులను పటిష్టం చేయడం ద్వారా జిల్లాలోకి వచ్చే అనధికారిక వస్తువులను అడ్డుకోవడం.

మొత్తానికి, కలెక్టర్ షాన్మోహన్"చెక్ పోస్ట్ ఆర్డర్స్" ఇప్పుడు జిల్లా యంత్రాంగంలో హాట్ టాపిక్‌గా మారాయి. సరిహద్దుల వద్ద నిఘా పెంచడం ద్వారా అక్రమార్కుల ఆట కట్టించడమే లక్ష్యంగా సాగుతున్న ఈ కార్యాచరణ, ముమ్ముందు మరెన్ని సంచలనాలకు దారితీస్తుందో వేచి చూడాలి.

# ఒడిశాలో వీల్‌చైర్ క్రికెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ద్వితీయ స్థానం

**– తూర్పుగోదావరి క్రీడాకారుల ప్రతిభకు కలెక్టర్ అభినందనలు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఇఅజఝఅస్త్ర జతీఅఎెవ జశీత్‌తీశీశ్రీ దీశ్రీుతీఎ శీట ×అఎఖు ఆధ్వర్యంలో, సమీర్ దివ్య సాహిత్య ట్రస్ట్ నిర్వహణలో ఒడిశా రాష్ట్రంలో ఫిబ్రవరి 21 నుండి 23 వరకు జరిగిన వీల్‌చైర్ క్రికెట్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు ద్వితీయ స్థానం సాధించింది. ఈ జట్టులో మొత్తం 8 మంది క్రీడాకారులు తూర్పుగోదావరి జిల్లాకు చెందినవారు కావడం విశేషం. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి క్రీడాకారులను అభినందించారు. దివ్యాంగ క్రీడాకారులు ప్రతిభతో రాష్ట్రానికి కీర్తి తీసుకువచ్చారని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా పరిపాలన తరఫున అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి (డీఎస్‌డీఓ) శేషగిరి, యోగా కోచ్ నాగేంద్ర, ఫుట్‌బాల్ కోచ్ నాగరాజు, చెస్ కోచ్ జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను కలిసి వినతి పత్రం అందించిన మాజీ ఎమ్మెల్యే సత్తి

**– మత్స్యకార సహకార సంఘం ఎన్నికలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** అనపర్తి నియోజకవర్గం, రంగంపేట మండలం, రంగంపేట, వెంకటాపురం మరియు సుభద్రంపేట గ్రామాలలో గురువారం మత్సకార సహకార సంఘ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మత్స్యకార సహకార సంఘం ఎన్నికలను ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా, పోలీసు అధికారుల ఒత్తిళ్లు లేకుండా పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డా.సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.ఈసందర్భంగా ఆయన తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ చేకూరి కీర్తి, జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్‌లను కలిసి గౌరవ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల ప్రతులను అందజేశారు. ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాత వైఖరి పాటించాలని, ఓటర్లు ఎలాంటి భయభ్రాంతులకు లోనుకాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా తగినభద్రతాచర్యలుతీసుకోవాలని సూర్యనారాయణ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రక్రియ మొత్తం శాంతియుతంగా, సజావుగా సాగేలా తగిన చర్యలు తీసుకుని, నిరంతర పర్యవేక్షణ చేయాలని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలనిఅధికారులనుకోరారు.ఈ కార్య క్రమంలో రంగంపేటమండలంజడ్పిటిసిపేపకాయలరాంబాబు పాల్గొన్నారు.

# "సహజ వ్యవసాయానికి జిల్లా పరిపాలన ప్రాధాన్యత

**మొదటిపేజి తరువాయి**

ప్రాణాంతక వ్యాధులు పెరుగుతున్నాయని స్పష్టంగా పేర్కొన్నారు. సహజ వ్యవసాయం ద్వారా పండించిన ఆహారాన్ని వినియోగించడం వల్ల కుటుంబ ఆరోగ్యం కాపాడుకోవచ్చని, భవిష్యత్ తరాలకు సురక్షితమైన జీవన విధానం అందించవచ్చని తెలిపారు. ఇంటి వద్ద స్థలం ఉన్న వారు హౌస్ గార్డెన్స్, టెర్రస్ గార్డెన్స్ ఏర్పాటు చేసుకోవాలని, సహజ పద్ధతుల్లో పండించిన కూరగాయలు, పండ్లు, ధాన్యాలు శరీరానికి అవసరమైన పోషకాలను సమృద్ధిగా అందిస్తాయని అధికారుల ద్వారా వివరించారు.

–అంగన్‌వాడీ, పాఠశాలల ద్వారా సహజ ఉత్పత్తుల వినియోగం పెంపు

ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన ఉత్పత్తులను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, పాఠశాల విద్యార్థులకు, గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు అందిస్తే సమాజంలో ఆరోగ్య స్థితి మెరుగుపడుతుందని జిల్లా స్థాయి అధికారులు అభిప్రాయపడ్డారు.

ఈ అంశంపై ప్రకృతి వ్యవసాయ శాఖ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, ౣవీఖీవీజు మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు సమగ్ర అవగాహన కల్పించారు.

–మహిళా సంఘాల పాత్ర కీలకం – ప్రణాళికల సమీక్షకు ఆదేశాలు

ప్రాజెక్ట్ డైరెక్టర్, ఐ=ఐూ బి నాగేష్ మాట్లాడుతూ, మహిళా సంఘాలు కమిటీలుగా ఏర్పడి గ్రామ స్థాయిలో సేంద్రీయ వ్యవసాయ సాగును ప్రోత్సహించాలని, ఉత్పత్తుల వినియోగంపై ప్రతి సంఘ సభ్యురాలికి అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని శాఖలు తమ తమ స్థాయిలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వినియోగాన్ని పెంపొందించే విధంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి, వాటి అమలును ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని కోరారు.

## కాకినాడ జిల్లా ఇన్చార్జ్ జేడీగా శ్రీధర్ బాధ్యతల స్వీకారం

**మొదటిపేజి తరువాయి**

కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు శ్రీధర్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పశుసంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న పథకాలు, పశుగ్రాసం లభ్యతమరియు పశువుల ఆరోగ్యసంరక్షణకోసం తీసుకుంటున్న చర్యలను ఈసందర్భంగా కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలోని పాడి రైతులకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పశుసంవర్ధక శాఖను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని శ్రీధర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శాఖకు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు రవాణా సంస్థ అధికారులు,మెరుగైన పనితీరు కనపరచాలి

**మొదటిపేజి తరువాయి**

పరిష్కరించాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనల పట్ల పట్ల అపరాధపు రుసుములు విధించడంతోపాటు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆన్‌లైన్ సేవలను ప్రజలకు సులభంగా అందుబాటులో ఉంచాలని సూచించారు. అవినీతి రహిత సేవలు అందించేందుకు పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ప్రజల సమయాన్ని ఆదా చేసే విధంగా పారదర్శక వ్యవస్థలు అమలు చేయాలని, ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కూడా సూచించారు. రవాణా సేవలసామర్థ్యం వాహనాల ఫిట్‌నెస్ ధ్రువ పత్రాలు, లైసెన్సులు జారీ సవ్యంగా చేపడుతూ రోడ్డు భద్రతా చర్యల్లో మెరుగైన పురోగతి కనబరచాలన్నారు. హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించడం రోడ్డు నియమ నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకుంటూ ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించి రక్షణతో కూడిన రవాణా వ్యవస్థను తీసుకుని రావాలన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలు–2026లో ప్రజలకు రహదారి భద్రత నియమావళి పట్ల అవగాహన పెంపొందించాలన్నారు. బ్లాక్ స్పాట్లలో రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌టిసి బస్సుల్లో జీరో ప్రమాదాల లక్ష్యంతో డ్రైవర్ల శిక్షణను బలోపేతం చేయాలన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను సరుకుల రవాణా వ్యవస్థలను మరింత శక్తివంతం చేయాలన్నారు. ఆటో డ్రైవర్ల సేవలో (వాహన మిత్ర) భాగంగా అర్హులైన వారందరికీ రూ. 15,000 గ్రాంట్ అందిస్తూ జిల్లా రవాణా శాఖ పరంగా జిల్లాను ముందు వరుసలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రోడ్డు రవాణా అధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్, శ్రీనివాసరావు, రవికుమార్, కౌశిక్ పాల్గొన్నారు.

# రోటరీ అసిస్టెంట్ గవర్నర్‌గా ధరణి అధినేత రమణారావు నియామకం




కాకినాడ,మేజర్‌న్యూస్ : రోటరీ అసిస్టెంట్ గవర్నర్‌గా కాకినాడకు చెందిన ప్రముఖ సంఘ సేవకులు, ఆధ్యాత్మిక చింతనాపరులు, క్రెడాయ్ కాకినాడ చాప్టర్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ధరణి కన్స్ట్రక్షన్స్ అధినేత అయిన టి.వి. రమణారావును నియమించారు, రమణ రావు 2026-27 రోటరీ క్యాలెండర్లో వివిధ కార్యక్రమాలను చేపట్టడానికి అవసరమైన ప్రణాళికలను రూపొందించుకుంటున్నారు. రోటరీ డిస్ట్రిక్ట్ 3020 గవర్నర్‌గా బాధ్యతలు చేపడుతున్న విజయవాడకు చెందిన ప్రముఖ సంఘ సేవకులు గుప్తా శ్రీరామ్ పరిపాలనా సౌలభ్యం నిమిత్తం అసిస్టెంట్ గవర్నర్లను నియమించారు. వారి టీమ్ లో కాకినాడ రోటరీ క్లబ్ కాకినాడ పూర్వాధ్యక్షులు, ధరణి కన్స్ట్రక్షన్స్ అధినేత టి.వెంకట రమణారావును నియమిస్తూ ఆదేశాలు చేరి చేశారు. వీరి ఆధ్వర్యంలో కాకినాడ రోటరీ క్లబ్, కాకినాడ సెంట్రల్ రోటరీ క్లబ్, కాకినాడ ఎలైట్ రోటరీ క్లబ్, కాకినాడ రోటరీ స్మార్ట్ సిటీ క్లబ్‌తోపాటు పెద్దాపురం రోటరీ సామ్రాజ్య క్లబ్బులు ఉన్నాయి. ఈ సంవత్సరం జూలై 1 నుండి వచ్చే సంవత్సరం జూన్ 30 వరకు రమణా రావు రోటరీ అసిస్టెంట్ బాధ్యతలను నిర్వహిస్తూ తనకు అప్పచెప్పిన బాధ్యతలను తన పరిధిలో ఉన్న ఐదు క్లబ్‌లకు చెందిన క్లబ్ కార్యవర్గం మరియు సభ్యుల అందరితోనూ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ రోటరీ గవర్నర్ శ్రీరామ్ సూచించిన సేవా కార్యక్రమాల విజయవంతానికి అవసరమైన సూచనలను సలహాలను అందజేస్తారు.

రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ గుప్త శ్రీరామ్ ఆధ్వర్యంలో విజయవాడ నగరంలో ఏర్పాటు చేసిన శ్రీకారం అసిస్టెంట్ గవర్నర్ల శిక్షణ శిబిరంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ బాధ్యతలు స్వీకరించిన టి. వి. రమణా రావు ప్రసంగించారు. కాకినాడ రోటరీ క్లబ్‌లో పుష్కరం కాలం వివిధ విభాగాలకు చెందిన కమిటీ బాధ్యతలను చేపట్టి సమర్ధవంతంగా నిర్వహించడమే కాక వాటికి మంచి గుర్తింపు మరియు పేరు తీసుకొచ్చారు. రోటరీ క్లబ్ కాకినాడలో టిక్కు సూచనల మేరకు సభ్యత్వాన్ని స్వీకరించిన కొద్ది కాలంలోనే ఆ క్లబ్ అధ్యక్షత బాధ్యతలు చేపట్టి విజయవంతంగా సంవత్సరం కాలంపాటు క్లబ్బును ప్రగతి మార్గమున నడిపించారు. అనేక అవార్డులు కూడా స్వీకరించారు. రోటరీ క్లబ్ కాకినాడలో యూత్ సర్వీసెస్, కమ్యూనిటీ సర్వీసెస్ విభాగాలలో బాధ్యతలు చేపట్టి పాఠశాల వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు క్రీడలలో అనేక పోటీలను నిర్వహించి మంచి ప్రశంసలు పొందారు.

# గొల్లప్రోలు టోల్ ప్లాజా వద్ద పోలీసుల తనిఖీలు






- డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు వాహన పత్రాల పరిశీలన

**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** రహదారి భద్రత మరియు ప్రమాదాల నివారణే లక్ష్యంగా గొల్లప్రోలు పోలీసులు ముమ్మర చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని టోల్ ప్లాజా వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్ సిబ్బందితో కలిసి ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని అరికట్టేందుకు, డ్రంక్ అండ్ డ్రైవ్ నియంత్రణ చర్యలలో భాగంగా పోలీసులు వాహనదారులకు బ్రీత్ అనలైజర్ల ద్వారా శ్వాస పరీక్షలు చేశారు. ద్విచక్ర వాహనాలు, కార్లు, లారీలను ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా ఉన్న వాహనాల్లోని లగేజీని పరిశీలించారు. ఈ తనిఖీల్లో భాగంగా "వాష్ & గో" కార్యక్రమం ద్వారా ప్రతి వాహనానికి సంబంధించిన ధృవీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్, ఆర్.సీ, పొల్యూషన్ నియంత్రణ పత్రం తదితర పత్రాలను తనిఖీ చేశారు. ప్రయాణికులకు మరియు వాహనదారులకు రహదారి భద్రతపై సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన మరియు సరైన పత్రాలు లేని వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపరాదని, ప్రయాణంలో తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

# మృతుల కుటుంబాలకు జమాల్ ఖాన్ ఆర్థిక సాయం



చింతూరు, మేజర్ న్యూస్ : మండలంలోని వివిధ కారణాలవల్ల మృతి చెందిన ఆదివాసి గిరిజన పేద కుటుంబాల వారికి గురువారం తెలుగుదేశం మండలాధ్యక్షులు జేకేసి ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ 4 కుటుంబాలకు గాను ఒక్కో కుటుంబానికి రూ.3000 చొప్పున మొత్తం 12 వేల రూపాయలను అందజేశారు.చట్టి గ్రామానికి చెందిన సవలం లక్ష్మయ్య కుటుంబం పెద్ద మృతి చెందడంతో కూతురు గిరిజకు 3 వేల రూపాయలు, చట్టి గ్రామానికి చెందిన చిచ్చుడి గంగమ్మ మృతి చెందడంతో తుర్రం చంద్రయ్యకు 3 వేల రూపాయలు అందజేశారు. రింగల గ్రామానికి చెందిన సోయం కాంతమ్మ మృతి చెందడంతో భర్త సోయం పంతులుకు మూడు వేల రూపాయలు అందజేశారు. చట్టి గ్రామానికి చెందిన సమ్మక్కకు రూ.3000 అందజేశారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు అనిగి చంద్రయ్య, తుర్రశీ చిన ముత్తయ్య. పీ.సాల్మాన్ రాజు, బొక్కిలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కొమరాజు లంకలో సిఐ శేఖర్ బాబు పల్లెనిద్ర



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం పట్టణ సిఐ శేఖర్ బాబు పట్టణ పరిధిలో గల కొమరాజులంక నందు పల్లె నిద్రలో భాగముగా గ్రామంలో బస చేసారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శేఖర్ బాబు మాట్లాడుతూ గతంలో ఉన్న కొమరాజు లంక గ్రామమునకు ప్రస్తుతం ఉన్న కొమరాజులంక గ్రామమునకు చాలా వ్యత్యాసం వచ్చిందని గతంలో గ్రామంలో యువత గొడవలు పడుతూ కేసుల్లో ఇరుక్కుంటూ ఉండేవారని కానీ ప్రస్తుతం యువతలో మార్పు పెద్దల్లో వచ్చిన మార్పు వల్ల ఎటువంటి గొడవలు జరగడం లేదని ప్రజలు ప్రశాంత జీవితాన్ని గడుపుతున్నారని, ఇలాంటి విధానాన్ని కొమ్మరాజులంక గ్రామంలో కొనసాగించాలని తెలిపారు. అలాగే ప్రస్తుతం ఎదుర్కొంటున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డబ్బులు ఎవరికి ఊరికే రావని, అత్యాశకు పోవద్దని, అజాగ్రత్తగా ఉండవద్దని, తెలియని లింకులు క్లిక్ చేయరాదని, ఓటీపీలు, బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌వర్డులు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరితోనూ పంచుకోరాదని హెచ్చరించారు. మైనర్ బాలలకు డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి వాహనాలు ఇవ్వవద్దని మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించాలని కోరారు.భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే 9440796567 నెంబర్‌కుగానీ లేదా డయల్ 112కుగానీ సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంటి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందించండి

- జిల్లా కలెక్టర్‌ను కోరిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పద్మశ్రీ అవార్డు గ్రహీత, సామాజిక శాస్త్రవేత్త, మాదిగల ఆరాధ్య దైవం మందకృష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గం సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో జరిగిన మందు గుండు సామాగ్రి పేలుడు భారీ విస్ఫోటనంలో మృతుల కుటుంబాలు తరుపున మెరుగైన వైద్యం నిమిత్తం.. జిల్లా కలెక్టర్ షన్ మోహన్‌ని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి బాధితులు తరపున కాకినాడ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో మెరుగైన వైద్యం అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ని కలిసినవారిలో.. మాహజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్‌పి) జిల్లా అధ్యక్షులు వల్లూరి సత్తిబాబు మాదిగ. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అనంతారపు రాజుమాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కాకాడ నూకరాజు మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పలివెల నవీన్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి దూలపల్లి వెంకటరమణ మాదిగ, ఎమ్మార్పీఎస్ సామర్లకోట మండల అధ్యక్షుడు మోర్త కృపారావు మాదిగ, ఎంఎస్‌పి పెద్దాపురం మండలాధ్యక్షులు విప్పర్తి రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ కాకినాడ నగరం అధ్యక్షులు తుమ్మలపల్లి సంతోష్ కుమార్ మాదిగ, ఎంఎస్‌పి కాకినాడ నగర అధ్యక్షులు పల్లపాటి శ్రీను మాదిగ, దేవరపు సురేష్ మాదిగ, మందపల్లి వెంకన్న మాదిగ, టేకేటి సారథి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# బివిసి కళాశాల చైర్ పర్సన్‌కు 'ఉమెన్స్ ఎక్సలెన్స్' అవార్డు



**అల్లవరం,మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఓడలరేవులోని బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల చైర్‌పర్సన్ డా. బోనం కనకదుర్గ ప్రతిష్ఠాత్మకమైన "మహిళా కీర్తి రత్న – ఉమెన్ ఎక్సలెన్స్ అవార్డు"కు ఎంపికై, పురస్కారాన్ని అందుకున్నారు. శ్రీశ్రీ కళావేదిక మరియు సవ్యసాచి గ్రూప్ ఆఫ్ ఇండియా ల సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలోని బెంజిసర్కిల్‌లో గల సర్వోత్తమ గ్రంధాలయ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ జాతీయ పురస్కారం ప్రదానం చేయబడింది. సమాజంలో తమ కృషి, పట్టుదల, ప్రతిభతో ఆదర్శంగా నిలిచిన మహిళలకు, అలాగే సాంస్కృతిక, సాహిత్య, సామాజిక సేవా రంగాలలో విశిష్ట సేవలందించిన ప్రముఖ మహిళా వ్యక్తిత్వాలకు ఈ అవార్డు ప్రదానం చేయడం జరుగుతుంది.

సాంకేతిక విద్యా రంగంలో ఓడలరేవు బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల ప్రతిభ, నిబద్ధత, సేవలను గుర్తించి డా. బోనం కనకదుర్గని ఈ అవార్డుకు ఎంపిక చేశారు.ఈ అవార్డు ప్రదానోత్సవంలో జీ.ఈశ్వరీ భూషణం, కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ సభ్యురాలు, నాట్య గురువు డా. ఎస్పీ భారతి, కత్తిమండ ప్రతాప్ తదితర ప్రముఖులు పాల్గొని డా. బోనం కనకదుర్గను ఘనంగా సన్మానించి పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీవీసీ విద్యాసంస్థల అధినేత బోనం కనకయ్య అభినందిస్తూ ఈ గౌరవం సంస్థకు గర్వకారణమని, మహిళా సాధికారతకు ఇది ప్రేరణగా నిలుస్తుందని ప్రశంసించారు.పురస్కారం స్వీకరించిన అనంతరం డా. బోనం కనకదుర్గ మాట్లాడుతూ, ఈ గౌరవం ప్రతి మహిళ కృషికి దక్కిన గుర్తింపు అనీ, సమాజాభివృద్ధి కోసం, మహిళా శక్తి వికాసం కోసం తన సేవలు నిరంతరం కొనసాగుతాయనీ తెలిపారు. విద్యా రంగంలో ఆమె చూపిన నాయకత్వం, సంస్థల అభివృద్ధికి చేసిన కృషి, సమాజానికి అందించిన సేవలు ప్రశంసనీయమని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డి.మహేశ్వర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆకుల ప్రవీణ్, ఎ.వో. ఎ.వై.ఆర్.వి. ప్రసాద్,హెచ్ వో డీలు, సిబ్బంది, విద్యార్థులు తమ సంతోషాన్ని తెలియజేశారు.

# మహిళా దినోత్సవ కార్యక్రమ నిర్వహణపై సమావేశం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా కలెక్టర్ షగిలి షాన్ మోహన్ ఆదేశాలతో జాయింట్ కలెక్టర్ కుమారి మనీషా పటేల్ పర్యవేక్షణలో జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ సాధికారిత అధికారిణి, జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, సి. హెచ్.లక్ష్మి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2026 కార్యక్రమానికి సంబంధించి ది. 02.03.2026 వ తేది నుండి ది. 20.03.2026 వ తేది వరకు వివిధ డిపార్టుమెంట్ల సమన్వయంతో కాకినాడ జిల్లా అంతటా సమావేశములు నిర్వహించుటకు గాను ప్రోగ్రామ్ షెడ్యూల్ గురించి జిల్లా అధికారులతో చర్చించడం మరియు ప్రారంభోత్సవ కార్యక్రమము కాకినాడ కలెక్టరేట్ కోర్ట్ హాల్ నందు ఏర్పాటు చేయడం జరిగినది. కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ, పి.సి.& పి.ఎన్ డి.టి, రుణ మేళా, స్కిల్ డెవలప్మెంట్, టీనేజ్ ప్రెగ్నన్సీస్, బాల్య వివాహాలు అంశాలు సంబంధించి అధికారులతో మాట్లాడటం జరిగినది. వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు సంబంధించి డిపార్టుమెంట్‌కి ఒక్కొక్కరి చొప్పున బెస్ట్ ఎంప్లాయ్ అవార్డ్స్ మార్చ్ 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున అవార్డు ప్రదానోత్సవం చేయడం జరుగుతుందని చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవమునకు సంబంధించి జాయింట్ కలెక్టర్ కుమారి మనీషా పటేల్ మాట్లాడుతూ అన్ని డిపార్టుమెంట్ల



సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి రోజు డైలీ రిపోర్ట్ ఫొటోస్, చిన్న వీడియోస్, బ్రీఫ్ నోట్, హాజరైన వారి సంఖ్య లైజనింగ్ ఆఫీసర్ ద్వారా జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ అధికారిణి వారికీ వాట్స్ యాప్ గ్రూప్ ద్వారా పంపించవలసిందిగా అధికారులను ఆదేశించడమైనది.

# కాకినాడ నగరాన్ని క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ నగరాన్ని క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు పలు చర్యలు చేపడుతున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఉదయం ఇంద్రపాలెం లాకుల వద్ద నుంచి ప్రతాప్ నగర్ బ్రిడ్జి సమీపంలోని కాకినాడ ముఖద్వారం వరకు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించిన పనులను ఆయన పరిశీలించారు. జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ డ్రైవ్‌లో భాగంగా సామర్లకోట కెనాల్ రోడ్డుకు ఇరువైపులా పెరిగిపోయిన పిచ్చి మొక్కలు, పేరుకుపోయిన చెత్తచెదారాలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాన్ని అమలు చేసి, నగర ప్రవేశద్వారం ప్రాంతాన్ని పరిశుభ్రంగా మార్చే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఎవరూ కెనాల్ రోడ్డుకు ఇరువైపులా చెత్త వేయకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరిటీ గార్డులను నియమించి పర్యవేక్షణను కట్టుదిట్టం చేస్తున్నామని చెప్పారు. చెత్త వేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కాకినాడ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని, స్వచ్ఛతకు అందరూ సహకరించాలని కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, ఈఈ ఆదినారాయణ, శానిటేషన్ సూపర్వైజర్లు నాయుడు, రాంబాబు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేవు దినేష్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి

**– సంతాపం వ్యక్తం చేసిన వైకాపా శ్రేణులు**



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలం గోడి గ్రామ కమిటీ వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు రేవు శ్రీనివాసరావు కుమారుడు దినేష్ కుమార్ మంగళవారం రాత్రి అమలాపురం నందు జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఈ అకాల మృతికి ప్రగాఢ సానుభూతిని, సంఘీభావాన్ని వ్యక్తం చేసి తనకు తోడుగా ఉంటూ మొత్తం కార్యక్రమాన్ని పూర్తి చేసిన ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ మరియు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్సిపి పార్టీ ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, అల్లవరం మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు యిళ్ళ శేషగిరిరావు, అల్లవరం మండలం వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు కొనుకు బాపూజీ, అల్లవరం మండలం వైస్ ఎంపీపీ వడ్డీ గంగాభవాని, గ్రామ సర్పంచ్ తోట శ్రీదేవి, తోట నరసింహారావు, జల్లి ఏడుకొండలు, పల్లి జేమ్స్, సీత బాబు రాజు, వర్దనపు కృష్ణ, కడలి ప్రసాద్, దొమ్మేటి వెంకటేశ్వరరావు, రేవు సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు. పుత్ర వియోగంతో బాధపడుతున్న రేవు శ్రీనివాసరావుకి వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందని పార్టీ నాయకులు ధైర్యం చెప్పడం జరిగింది.

## పీఏసీ సభ్యుడు గొల్లపల్లిని కలిసిన జగ్గిరెడ్డి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ మంత్రి రాజోలు నియోజకవర్గం పూర్వపు ఇంచార్జ్ గొల్లపల్లి సూర్యారావును రావులపాలెంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. మొన్నటివరకు రాజోలు నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న గొల్లపల్లి సూర్యారావు వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్చార్జి పదవి నుండి తప్పించి పిఏసి సభ్యులుగా నియమించారు. ఇది కూడా తన అనారోగ్యము దృష్ట్యా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించలేని నేపథ్యంలో ఆయన కోరిక మేరకు ఈ విధంగా నియమించినట్లు తెలుస్తుంది. అదే సందర్భంలో రాజోలు నియోజకవర్గం ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే పాములు రాజేశ్వరి దేవి నియమితులు కావడం పట్ల కూడా వీరు సానుకూలతను వ్యక్తం చేశారనేది తెలిసింది. అయితే ఇటీవల అనారోగ్యంతో రావులపాలెంలోని విశ్రాంతి తీసుకుంటున్న సూర్యారావును చిర్లతో పాటు రాజోలు నియోజకవర్గం ముఖ్య నాయకులు బుధవారం రావులపాలెం పార్టీ కార్యాలయం వద్ద శాలువతో సత్కరించి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

## పారిశుధ్య ఉద్యోగాల్లో రెల్లి సామాజికవర్గానికి ప్రాధాన్యం

**– మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ**



**గొల్లపోలు, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో రెల్లి కమ్యూనిటీకి ప్రత్యేక గౌరవం ఉందని, సమాజంలో పారిశుధ్య కార్మికులు అంది చే సేవలు ఎంతో కీలకమైనవని పిఠాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ అన్నారు. బుధవారం పిఠాపురం, గొల్లప్రోలు ప్రాంతాలకు చెందిన రెల్లి కమ్యూనిటీ పెద్దలు కాకినాడ లోని వర్మ స్వగృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ వారితో మాట్లాడుతూ... ఇటీవల విడుదలైన 40 పారిశుధ్య ఉద్యోగాల్లో స్థానిక రెల్లి సామాజిక వర్గ అభ్యర్థులకే ప్రాధాన్యం కల్పించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ నియామకాలకు సంబంధించి స్థానికులకు పెద్దపీట వేయాలని ఇప్పటికే మంత్రితో ఫోన్లో మాట్లాడినట్లు తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లి, స్థానిక రెల్లి కులస్తులకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు అందేలా తన వంతు కృషి చేస్తానని కమ్యూనిటీ పెద్దలకు వర్మ భరోసా ఇచ్చారు.

# శిక్షణా తరగతుల ద్వారా నాయకత్వ లక్షణాలు

**– రామచంద్రపురం నుంచి మంగళగిరి శిక్షణా తరగతులకు తరలివెళ్లిన టీడీపీ పార్టీ శ్రేణులు**
**– జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించిన కూటమిపార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం**



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** పార్టీ శిక్షణా తరగతుల ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చునని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ నెల 5, 6 తేదీలలో నిర్వహి ంచనున్న శిక్షణా తరగతులకు రామచంద్రపురం నియోజకవర్గం నుంచి పలువురు నాయకులు, క్లస్టర్ ఇన్చార్జిలు బయలుదేరి వెళ్లే వాహనాన్ని వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పట్టణ అధ్యక్షులు ఉండవల్లి శివ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ, పార్టీ బలోపేతం, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంపు, ప్రభుత్వ పథకాలపై స్పష్టమైన అవగాహన, ప్రజలతో మరింత సాన్నిహిత్యం పెంచడం లక్ష్యంగా ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక రాజకీయ పరిస్థితుల్లో సోషల్ మీడియా వినియోగం, బూత్ స్థాయి బలోపేతం, ఎన్నికల వ్యూహాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుదనం వంటి అంశాలపై ప్రత్యేక మార్గదర్శకాలు అందజేయబడతాయని పేర్కొన్నారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రతి గ్రామం, ప్రతి వార్డుకు చేర్చే బాధ్యత క్లస్టర్ ఇన్చార్జిలదేనని, శిక్షణ ద్వారా వారికి మరింత స్పష్టత, ధైర్యం, నాయకత్వ నైపుణ్యాలు పెంపొందుతాయని అన్నారు. రామచంద్రపురం నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో నాయకులు పాల్గొనడం పార్టీ పట్ల ఉన్న అంకితభావాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. శిక్షణా తరగతులకు హాజరవుతున్న వారిలో నాయకులు మేడిశెట్టి సూర్యనారాయణ, కంచుమర్తి బాబురావు, పెంకె సాంబశివరావు, చెల్లి గోపాలకృష్ణ, పలివెల ప్రకాష్, వనుం వీరబ్రహ్మం, పలివెల రాజు, సలాది సాయిబాబా, సలాది పట్టాభిరామయ్య, మరివాడ సూరిబాబు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, అక్కల రిశ్వంత్ రాయ్, ఉండవల్లి శివ, చందమామ వాసు, కవల నానాజీ, గేదల దొరబాబు తదితరులు పాల్గొన్నారు. పార్టీ మరింత బలోపేతం దిశగా ఈ శిక్షణా తరగతులు ఒక మైలురాయిగా నిలుస్తాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పులి భయంతో గిరిజనుల జీవనానికి విఘాతం

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో పెద్ద పులి సంచారంతో ప్రజలు జీవనానికి ఇబ్బందిగా మారిందని గిరిజనులు ఆందోళన వ్యక్తం చేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి రంపచోడవరం నియోజకవర్గంలో జరుగుతున్న పులి కలహంపై స్పందించారు. రంపచోడవరం పరిసర గిరిజన గ్రామాల వద్ద దట్టమైన అడవులు ఉండటం వలన అటవీ అధికారులు పులిని అడవుల్లో వదిలినట్టు సమాచారం అందిందని తెలిపారు. అయితే ఆ పులి గ్రామాల చుట్టూ తిరుగుతుండటంతో గిరిజన ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. గిరిజన రైతులు వేకువజామునే తోట పనుల కోసం బయలుదేరుతారు. ప్రస్తుతం పులి సంచారం కారణంగా వారు భయంతో పనులకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వేసవి కాలంలో పశువులను, మేకలను, ఆవులను మేత కోసం కొండలు, లోయల ప్రాంతాలకు వదిలేస్తారు. ఆ సమయంలో పులి దాడులకు గురై పశువులు నష్టం చవిచూడే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ పరిస్థితిపై అటవీ అధికారులు తక్షణమే స్పందించి, గ్రామాల వద్ద సంచరిస్తున్న పులిని పట్టుకొని జూపార్క్‌కు తరలించాలని చైర్మన్ కోరారు. లేనిపక్షంలో ఆగ్రహానికి గురైన గ్రామస్తులు పులిపై దాడి చేసే అవకాశముందని హెచ్చరించారు. పులి సంచారంపై పూర్తి



బాధ్యత అటవీ శాఖ తీసుకోవాలని, పశువుల నష్టం జరిగిన పక్షంలో వెంటనే తగిన పరిహారం చెల్లించాలని గిరిజన ప్రజలు కోరుతున్నారని వెల్లడించారు. గిరిజన అడవుల్లో సహజంగా ఉన్న పులులు సాధారణంగా తమ పరిధిలోనే ఉంటాయని, ప్రత్యేకంగా పులులను గిరిజన ప్రాంతాల్లో వదలడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డారు. పులి ఆరోగ్య పరిరక్షణతోపాటు గ్రామ ప్రజల భద్రతపై సమానంగా దృష్టి పెట్టాలని, తక్షణ చర్యలు తీసుకోవాలని అటవీ అధికారులకు చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి సూచించారు.

# పోటీలు మాత్రమే ఆరోగ్యకరమైన జీవన శైలికి, సమన్వయానికి, ప్రతీకలు





**– జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి**

**అమలాపురం, మేజర్ న్యూస్ :** పోటీలు మాత్రమే కాదని, అవి ఆరోగ్యకరమైన జీవన శైలికి, సమన్వయానికి, నాయకత్వ లక్షణాలకు ప్రతీకలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి అన్నారు. జిల్లా వైద్య సేవల సమ న్వయ అధికారి ఆధ్వర్యంలో కోనసీమ హెల్త్ వారియర్స్ స్పోర్ట్స్ మీట్-2026 కోనసీమ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల సిబ్బందితో గత నెల 15, 16 తేదీలలో అంబాజీపేట కేంద్రంగా నిర్వహించిన క్రికెట్ పోటీలు, అదేవిధంగా గత నెల 21, 22న స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను జ్ఞాపికలు ప్రశంసా పత్రాలను జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా విజేతలకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోనసీమ హెల్త్ వారియర్స్ స్పోర్ట్స్ మీట్‌లో విజేతలకు బహు మతులు అందజేయడం నాకు ఎంతో ఆనందాన్ని, గౌరవాన్ని కలిగించిందన్నారు. క్రీడారంగంలో ప్రతిభను చాటడంతో పాటుగా ఆరోగ్య రంగంలో సేవలందిస్తు న్న హెల్త్ వారియర్స్ ప్రతిరోజూ సమాజ ఆరోగ్యం కోసం కృషి చేస్తూ ఆరోగ్య కర సమాజ స్థాపన దిశగా ముందుకు సాగాలన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసా న్ని పెంపొందించుకోవడం ఎంతో శ్రేయస్కరమన్నారు ఈ స్పోర్ట్స్ మీట్ విజయ వంతంగా నిర్వహించిన నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు, పాల్గొన్న ప్రతి ఒక్కరూ విజేత లేనని బహుమతులు పొందినవారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య సేవలు సమన్వయ అధికారి డాక్టర్ కే.కార్తీక్ రెడ్డి వారి వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీపురం ప్రభుత్వ వైద్యశాలకు ప్రహరీ గోడ నిర్మించాలి

**– ఐటిడిఎ పిఓకి వినతి పత్రం**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** పోలవరం జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామంలో గల ప్రభుత్వ వైద్యశాలలో ప్రహరీ గోడ లేక, ఆ వైద్యశాల ప్రాంగణంలోకి పశువులు వెళ్లి ఆ వైద్యశాల వెళ్లి వాతావరణాన్ని పాడు చేస్తున్నాయని, ఆ వైద్యశాలకు ప్రహరీ గోడను నిర్మించి, గేటు ఏర్పాటు చెయ్యాలి అని టీడీపీ మండల కార్యదర్శి కనితి మధు బుధవారం చింతూరు ఐటిడిఎ పిఓ కి వినతి పత్రం అందించడం జరిగింది. వినతి పత్రం అందుకున్న ఐటీడీఏ పీవో తక్షణమే స్పందించి, ఆస్పత్రి గోడ నిర్మాణం ఏర్పాటు చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అని, ఐటీడిఏ పిఓ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాని తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ప్రధాన కార్యదర్శి కనితి మధు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెనుబల్లి సీతయ్య, కురుసం ముత్తులు, పెనుబల్లి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– గర్భిణులు, బాలింతలు వ్యాక్సినేషన్ తప్పనిసరిగా వేయించుకోవాలి**
**– వైద్య పర్యవేక్షకులు భాషా**



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బాలింతలు, గర్భిణీలు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయిం చుకోవాలని వైద్య ఆరోగ్య పర్యవేక్షకులు భాషా అన్నారు. గొల్లప్రోలు మండలం చిన్న జగ్గంపేటలో బుధవారం గర్భిణులు,బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వైద్య పర్యవేక్షకులు బాషా మాట్లాడుతూ తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలను వివరించారు. ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వాటి నుంచి రక్షణ పొందేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని, గర్భిణులు క్రమం తప్పకుండా సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవాలని, అలాగే సూచించిన టీకాలను (వ్యాక్సినేషన్) ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించకూడదని సూచించారు. పుట్టిన శిశువులకు మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలని, అదే వారికి సంపూర్ణ ఆహారమని తెలిపారు. ఆరు నెలల తర్వాత అదనంగా పౌష్టికాహారం అందించడంతో పాటు, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా తల్లీబిడ్డలు ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో బాలింతలు, గర్భిణీ స్త్రీలు, స్థానిక ఆశా కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెంకన్న నిత్యాన్నదాన పథకానికి విరాళాలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్యాన్నదాన పథకానికి బుధవారం విజయవాడకు చెందిన కామినేని రాజా శ్రీనివాస్, నాగమణి దంపతులు రూ.1,00,116లు; అనపర్తికి చెందిన ఇందిగా సుబ్రహ్మణ్యం దంపతులు రూ.20,116లు విరాళంగా అందించారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సూపర్నెంట్ రాంబాబు, సిబ్బంది స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

# ప్రపంచ తెలుగు మహాసభలలో 'తెలుగు కవితానీరాజనం'కు మూడు రికార్డులు



**అమలాపురం, మేజర్ న్యూస్** : ప్రపంచ తెలుగు మహాసభలలో 'తెలుగు కవితానీరాజనం'కు మూడు రికార్డులు, మరో మూడు దృవపత్రాలు, పతకాలు. తెలుగు భాషా వైభవం మరియు సాహిత్య స్ఫూర్తికి అంకితమైన ఒక చారిత్రాత్మక వేడుకగా, రాజమహేంద్రవరంలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ అమలాపురంలోని కోనసీమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ సంయుక్తంగా "తెలుగు కవితా నీరాజనం అనే మహత్తర సాహిత్య కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది.

ఈ విశిష్ట కార్యక్రమంలో 3,000 మందికి పైగా కవులు, రచయితలు, విద్యార్థులు మరియు భాషాభిమానులు ఉత్సాహంగా పాల్గొని తెలుగు కవితలను సమర్పించారు. తెలుగు సాహిత్య సమృద్ధిని వేడుకగా జరుపుకోవడానికిమరియప్రోత్సహించడానికి ఇది ఒక అద్భుత వేదికగా నిలిచింది. ఒకే కార్యక్రమంలో అత్యధిక మంది పాల్గొని తెలుగు కవితలు చదివి వినిపించినఘనతను సాధించి, ఈ కార్యక్రమం అధికారిక గుర్తింపును పొందింది ఈ ప్రతిష్టాత్మక విజయానికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థల నుండి అధికారిక గుర్తింపు లభించింది. 2026 ఫిబ్రవరి 28 మరియు మార్చి 1 తేదీలలో అమలాపురంలోని లో నిర్వహించిన 3వ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా రికార్డు ధ్రువపత్రాలను ప్రదానం చేశారు. ఈ పురస్కార వేడుకకు గౌరవనీయ అతిథులుగా టాటా వెంకట వర ప్రసాద్ , కొండ నరసింహారావు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ తరపున డా. ప్రసన్నశ్రీ, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తరపున అలమండ ప్రసాద్ పాల్గొన్నారు.

రికార్డు గుర్తింపుతో పాటు, తెలుగు సంస్కృతి మరియు వారసత్వ పరిరక్షణలో విశిష్ట కృషికి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రత్యేక సత్కారాన్ని అందజేసింది. రికార్డు ధ్రువపత్రాలు మరియు పురస్కారాలను గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్, కిమ్స్ వైద్య విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ కె.వి.విసత్యనారాయణ రాజు (చైతన్య రాజు) ఘనంగా ప్రదానం చేశారు. తెలుగు సాహిత్య ప్రోత్సాహం మరియు సాంస్కృతిక పరిరక్షణ పట్ల సంస్థల దూరదృష్టి నాయకత్వం మరియు అచంచల నిబద్ధతకు ఇది ఒక గౌరవప్రదమైన గుర్తింపుగా నిలిచింది. ఈ చారిత్రాత్మక విజయగాథ తెలుగు భాష యొక్క చిరస్మరణీయ శక్తికి ప్రతీకగా నిలుస్తూ, వేలాది కవులు, విద్యార్థులు, పండితులు మరియు సాహిత్యాభిమానుల సమిష్టి అభిరుచిని ప్రతిబింబిస్తోంది. 'తెలుగు కవితా నీరాజనం' ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పడమే కాకుండా, మాతృభాషలో సృజనాత్మక వ్యక్తీకరణకు కొత్త ఉత్సాహాన్ని కలిగించింది. అర్థవంతమైన, విశాల స్థాయి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రాంతీయ భాషలను సంరక్షించటం మరియు వేడుకగా జరుపుకోవటం వైపు పెరుగుతున్న చైతన్యానికి ఈ మైలురాయి ప్రతీకగా నిలుస్తూ, తరతరాలకు తెలుగు భాష యొక్క శాశ్వత వారసత్వాన్ని మరింత బలపరుస్తోంది.


# ప్రభుత్వ రహదారిని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకున్న అధికారులు

**అమలాపురం, మేజర్ న్యూస్** : మండలంలోని వెలువలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రహదారిని ధ్వంసం చేసి ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న వ్యక్తులపై తహశీల్దార్ మరియు ఎంపిడిఓలు సంయుక్తంగా చర్యలు తీసుకున్నారు. వెలువలపల్లిలోని రామాలయం వీధిలో నూతన రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ నిధులు మంజూరు చేసారు. ఆ నిధులతో రహదారి నిర్మాణంలో భాగంగా మట్టిఎనిచేసి, ఎర్ర కంకర నల్ల కంకర వేసి రోలర్‌తో చదును చేయటం జరిగింది. ఇక కాంక్రీట్ రోడ్ వేయాల్సి ఉన్న పరిస్థితిలో గ్రామానికి చెందిన మోత అర్జునరావు మోత నాగవేణి రహదారికి ధ్వంసంచేసి కొబ్బరి మొక్కలు నాటారు. దీనితో వీరిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ప్రజాపరిష్కార వేదిక కార్యక్రమంలో ఎంపీడీవో కు సోమవారం ఫిర్యాదు చేసారు. తమ రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వారి దుశ్చర్యల కారణంగా సుమారు లక్ష రూపాయల మేర ప్రభుత్వానికి నష్టం వాటిల్లినట్లు తెలిపారు. స్వాంతంత్ర్యం వచ్చి ఎనభైయేళ్ళు కావస్తున్నా తమకు ఇప్పటివరకు రోడ్డు వేయ లేదని వివరించారు. స్థానిక శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ చొరవతో రోడ్ మంజూరైందని అన్నారు. దీనికి వారిద్దరూ విఘాతం కలిగిస్తున్నారని వివరించారు. రహదారికి నష్టం కలిగించటం తోపాటు, రోడ్ నిర్మాణానికి ఆటంకం కలిగించి, రాకపోకలకు ఆటంకం



కలిగిస్తున్న సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో మండలం స్థాయి అధికారులు అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని నిందితులను హెచ్చరించారు. దాంతో నిందితులు అర్జునరావు, నాగవేణిలు అక్రమంగా రోడ్‌పై పాతిన కొబ్బరి మొక్కలను వారే స్వయంగా తొలగించారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రెండు టన్నుల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత






**రావులపాలెం, మేజర్ న్యూస్** : పేదోడు ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ బియ్యాన్ని అక్రమార్కులు వ్యాపార కేంద్రంగా మలుచుకుని రేషన్ మాఫియాగా తయారయ్యి వాటిని అతి తక్కువ ధరకు పేదల దగ్గర కొనుగోలు చేసి అధిక ధరకు రైస్ మిల్లులకు విక్రయించే ధోరణి మండలంలో చోటుచేసుకుంది.

ఇదే ఆధునిక తిలాపాపం తల పిడెకడు అన్నట్టు అధికారులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరించడం కోసమేరుపు. ఇటువంటి ఘటన రావులపాలెంలో చోటుచేసుకుంది. బుధవారం సాయంత్రం వివిధ ప్రాంతాల నుండి కొనుగోలు చేసిన రేషన్ బియ్యంను ఎపి 39 టిజె 8358 నెంబర్ గల వ్యాన్‌పై తరలిస్తుండగా రావులపాడు జాతీయ రహదారిపై ఇద్దరు యువకులు ఆపి పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు స్వాధీనం చేసుకున్నారు.

వీరితో పాటు కొంతమంది యువకులు ఈ అక్రమ రేషన్ వ్యాపారం చేస్తున్న గంగరాజు అనే వ్యక్తిని సంప్రదించగా అతడు వచ్చి తిలాపాపం తలపిడికుడు అన్నట్టు స్టేషన్ ఆవరణలో సెటిల్ చేసుకున్నాడు. అయితే అయితే కేసు నమోదు మాత్రము వీరేంద్ర సిద్ధు అనే డ్రైవర్‌పై నమోదు చేయడం కొసమెరుపు. అసలు ఏం జరిగిందనే దానిపై పూర్తి విచారణ చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్ శిక్షణ



**రంపచోడవరం, మేజర్ న్యూస్** : రంపచోడవరం ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో బాలికలకు ఉమెన్ ఎంపవర్మెంట్ వీక్‌లో భాగంగా సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం రంపచోడవరం సిఐ ఎన్.సన్యాసి నాయుడు, ఎస్ఐ వెంకటరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైనర్ వంతల సందీప్ కుమార్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో పాఠశాల బాలికల ందరూ పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంను ఉద్దేశించి పాఠశాల హెచ్ఎం అన్నామని మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం బాలికలకు ఎంతో ఉపయోగకరమని తెలయజేసారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దాపురం ఇన్‌చార్జి ఆర్డీఓగా ఎన్.శ్రీధర్

**- మర్యాదపూర్వకంగా కలిసిన తహశీల్దార్ వెంకటలక్ష్మీ, కార్యాలయ సిబ్బంది**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : పెద్దాపురం ఇన్‌చార్జి ఆర్డీఓగా ఎన్.శ్రీధర్ బుధవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కాకినాడ జిజిహెచ్‌లో ఎస్.డి.సిగా విధులు నిర్వహిస్తూ పెద్దాపురం ఇన్‌చార్జి ఆర్డీఓగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్డీఓ ఎన్.శ్రీధర్‌ను పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ, ఆర్డీఓ కార్యాలయ డిటిలు ఎం.వి.భానుకుమార్, కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించినవారిలో ఉన్నారు.

# పదవతరగతి పరీక్షలు అత్యంత పారదర్శకంగా సక్రమంగా నిర్వహించాలి




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : మార్చ్ 15 నుంచి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను అత్యంత పారదర్శకంగా పగడ్బందీగా నిర్వహించాలని, ప్రాంతాయ సంయుక్త సంచాలకులు నాగమణి వివరించారు. బుధవారం పెద్దాపురం డివిజన్ పరిధిలోని 60 పరీక్షా కేంద్రాలలో జరగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై పిఠాపురం బిఎంఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యాశాఖాధికారులకు సమీక్ష సమావేశం డిఇఓ పి.రమేష్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతాయ సంయుక్త సంచాలకులు నాగమణి మాట్లాడుతూ విద్యార్థులకు సౌకర్యంగా ఉండే విధంగా పరీక్షా కేంద్రాలలో పూర్తిస్థాయిలో ఫర్నీచర్, టాయిలెట్స్, లైట్లు, ఫ్యాన్లు, త్రాగునీరు, వైద్య సదుపాయాలు, వంటివి ఏర్పాటు చేయాలని, అలాగే పరీక్షా పత్రాలను పోలీస్ స్టేషన్‌లో భద్రపరచి, పరీక్షా టైంటేబుల్ ప్రకారం పరీక్షా కేంద్రాలకు సరఫరా చేసి, పరీక్షలను అత్యంత పారదర్శకంగా, సక్రమంగా నిర్వహించాలని ఆమె సూచించారు. డిఇఓ పి.రమేష్ పరీక్షల నిర్వహణ బోర్డు సెక్రటరీ ఎం.వెంకట్రావు, పరీక్షా విభాగం అసిస్టెంట్ కమీషనర్ రమణి, తదితరులు పదవ తరగతి పరీక్షల నిర్వహణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో డివైఇఓ ప్రభాకర శర్మ, పెద్దాపురం డివిజన్‌లోని మండల విద్యాశాఖాధికారులు, పదవ తరగతి పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటు అధికారులు, పాల్గొన్నారు.

# వేట్లపాలెం బాధితులకు బియ్యం ఆర్ధిక సాయం పంపిణీ



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** వేట్లపాలెం ప్రమాద ఘటనలో పలువురు మృతి చెందడం, మరి కొందరు తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందడం దురదృష్టకరమైన సంఘటన అని డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు పేర్కొన్నారు. బుధవారం సామర్లకోట మండలం వేట్లపాలెం, మేడపాడు, పట్టణ పరిధి కుమ్మరి వీధి ప్రాంతాల్లో గల బాణా సంచా ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు, క్షతగాత్రుల కుటుంబాలకు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సహకారంతో రూ. 25000/- మరియు 25 కేజీల బియ్యాన్ని డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయ చినరాజప్ప తనయుడు జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు రంగనాగ్,కూటమి నాయకులు చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ రామస్వామి బాబు మాట్లాడుతూ వేట్లపాలెం ప్రమాద ఘటన దురదృష్టకరమని ప్రమాద సంఘటన జరిగిన వెంటనే పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప,తాను జిల్లా కలెక్టర్, ఎస్పీ దృష్టికి సమాచారం తీసుకువెళ్లి రక్షణ చర్యలు చేపట్టే విధంగా జిల్లా యంత్రాంగం కృషి చేసిన అప్పటికే పెద్ద ఎత్తున ప్రాణ నష్టం, పలువురు తీవ్ర గాయాలు కావడం జరిగిందన్నారు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు సామర్లకోటలో పర్యటించి సంఘటన స్థలాన్ని బాధితులను పరామర్శించి ప్రభుత్వం తరుపున ఆదుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాకినాడలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి మెరుగైన చికిత్స అందించాలని సూచించారని, మృతుల కుటుంబాలకు 20 లక్షల ఎక్స్గ్రేషియా సైతం ప్రకటించడం జరిగింది అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రమాద ఘటన లో మృతి చెందిన గాయపడిన కుటుంబాలకు అండగా ఉంటుందని, అర్హులైన వారికి ఉద్యోగం కల్పించేలా చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ అసోసియేషన్ నాయకులు నున్న రామకృష్ణ, గుమ్మల్ల సత్యనారాయణ,సైరస్ శ్రీను,మట్టే శ్రీనివాస్, రామా రైస్ మిల్ కాటంరాజు,కూటమి నాయకులు బదుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, అడబాల కుమారస్వామి, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, గుమ్మల రామకృష్ణ, అందుగుల మని కుమారి,తాతపూడి కృష్ణ బాబు, కాపవరపు కుమార్, బలుసు వాసు,తుమ్మల ప్రసాద్,ముత్యం రాజబాబు, పైన్ని శ్రీనివాస్, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 2 సంవత్సరాలుగా విద్యుత్ లేక మూతపడిన అర్బన్ ఆరోగ్య కేంద్రం

**- శాసన మండలిలో ప్రస్తావించిన ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్**

**- తక్షణ చర్యలకు ప్రభుత్వానికి విజ్ఞప్తి**



**పెరవలి, మేజర్ న్యూస్ :** భీమవరం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ సమీపంలో నిర్మించబడిన అర్బన్ ఆరోగ్య కేంద్రం 2 సంవత్సరాలుగా ప్రజల వినియోగానికి అందకుండా ఉండటం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఈ అంశాన్ని మార్చి 4వ తేదీ బుధవారం శాసన మండలిలో ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ ప్రస్తావించారు. 2023 సంవత్సరంలో గత ప్రభుత్వ హయాంలో పూర్తిస్థాయి సౌకర్యాలతో నిర్మించబడిన ఈ ఆరోగ్య కేంద్రం కేవలం విద్యుత్ కనెక్షన్ లేకపోవడం వల్ల ఇప్పటివరకు ప్రారంభం కాలేదని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ అర్బన్ ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల దాదాపు 25 వేల జనాభా నివసిస్తున్న నేపథ్యంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ప్రతిపాదించి నిర్మాణం పూర్తి చేసినప్పటికీ చిన్న కారణంతో ప్రారంభం కాకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.

ఈ కేంద్రానికి అవసరమైన ఆరోగ్య సిబ్బందిని కూడా కేటాయించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు వైద్య సేవల నుండి దూరమవుతున్నారని ఎమ్మెల్సీ రవీంద్రనాథ్ విమర్శించారు. ఇది అధికారుల అలసత్వానికి స్పష్టమైన నిదర్శనమని అన్నారు.ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఆరోగ్య కేంద్రానికి విద్యుత్ కనెక్షన్ కల్పించి, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు సకాలంలో వైద్య సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్సీ రవీంద్రనాథ్ విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం సహించరానిది అని దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కూడా కోరుతున్నారు.

# పదో తరగతి పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు






**- జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పదో తరగతి పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి. రమేష్ తెలిపారు. మార్చి 16 నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పారదర్శకంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా నిర్వహించాలని విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదేశించారు. పెద్దాపురం డివిజన్ పరిధిలోని 60 కేంద్రాల్లో జరగనున్న పరీక్షల నిర్వహణపై బుధవారం పిఠాపురం బి.ఎమ్.ఆర్. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పెద్దాపురం డివిజన్ ఉప విద్యాధికారి ప్రభాకర శర్మ అధ్యక్షతన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ఫర్నిచర్, మరుగుదొడ్లు, లైట్లు, ఫ్యాన్లు, తాగునీరు, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలని కాకినాడ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్జేడి) జి. నాగమణి అధికారులను ఆదేశించారు. పరీక్షా పత్రాలను పోలీస్ స్టేషన్లలో భద్రపరచాలని, టైమ్ టేబుల్ ప్రకారం ఆయా కేంద్రాలకు వాటిని సరఫరా చేసి, పరీక్షలను అత్యంత పారదర్శకంగా జరిపించాలని కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి డీఈవో పి.రమేష్ అన్నారు. పరీక్షల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిబంధనలను జిల్లా ఉమ్మడి పరీక్షల నిర్వహణ బోర్డు సెక్రటరీ ఎం. వెంకట్రావు, పరీక్షా విభాగం అసిస్టెంట్ కమీషనర్ రమణి వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పెద్దాపురం డివిజన్ పరిధిలోని ఎంఈవోలు, చీఫ్ సూపరింటెండెంట్లు మరియు ఇతర డిపార్ట్మెంట్ అధికారులుపాల్గొన్నారు.

## కాకినాడలో పన్నుల వసూళ్లపై కమీషనర్ విజ్ఞప్తి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నగర అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఆస్తి పన్ను మరియు కుళాయి పన్నులను సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కాకినాడ నగర పాలక సంస్థ కమీషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

బుధవారం స్మార్ట్ సిటీ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆయన పలు విషయాలను వెల్లడించారు. కాకినాడ కార్పొరేషన్ పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో వెనకబడి ఉందని తెలిపారు. గత సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది పన్నుల వసూళ్లు ఆశించిన స్థాయిలో లేవని ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావాలంటే పన్నుల వసూళ్లు సమర్థవంతంగా జరగాలని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమ బాధ్యతగా ఆస్తి పన్ను, కుళాయి పన్నులను నిర్దేశిత గడువులోపు చెల్లించాలని కోరారు. పన్నుల ద్వారా వచ్చిన ఆదాయంతోనే మౌలిక వసతుల అభివృద్ధి, రహదారుల సంరక్షణ, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా వంటి సేవలను మెరుగుపరచడం సాధ్యమవుతుందని ఆయన వివరించారు.డిప్యూటీ కమీషనర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ నగర అభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని అన్నారు. పన్నులను సకాలంలో చెల్లించడం ద్వారా నగరాన్ని పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు.

## దివిలిలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, దివిలి గ్రామంలో బుధవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగదూడల ప్రదర్శన కార్యక్రమం డిప్యూటి డైరెక్టర్ కాంతారావు, అసిస్టెంట్ డైరెక్టర్ టి.రామస్వామిల ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో భాగంగా లేగదూడలకు మందులు, పోషకులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు జట్ల విజయ్‌బాబు, ఎంపిటిసి వీరభద్రం, పశు వైద్యులు డా.కళ్యాణి, డా.వినోద్, డా.మస్తాన్ బీ, సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ అక్షరాంధ్ర ప్రీ ఫైనల్ పరీక్షలు పర్యవేక్షించిన పి.డి.



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో మెప్మా సిఎంఎం భ్రమరాంబ అధ్యక్షతన ఉల్లాస్, అక్షరాంధ్ర ప్రీఫైనల్ పరీక్షలు లెర్న్ అందరికి బుధవారం పరీక్షలు నిర్వహించడం జరిగింది. పట్టణంలోని అన్ని వార్డులలో ఈ పరీక్షలు నిర్వహించడం జరిగిందని, సిఎంఎం భ్రమరాంబ తెలిపారు. ఈ నెల 15వ తేదిన ఫైనల్ ఎగ్జామ్ నిర్వహించడం జరుగుతుందని, పరీక్షలలో పాల్గొనేవారికి సంబంధిత స్కూల్స్‌లలో 9 గంటలకు హాజరు కావాలని సిఎంఎం తెలిపారు. అలాగే ప్రీఫైనల్ పరీక్షలకు పి.డి. టి.కనకరాజు, జిల్లా జీవనోపాదుల స్పెషలిస్ట్ రవిశంకర్, హాజరై పర్యవేక్షించడం జరిగినట్లు సిఎంఎం తెలిపారు.

# ఈనెల 8న మహిళలకు ప్రత్యేక జాబ్ మేళా



రామచంద్రపురం,మేజర్‌న్యూస్ : రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టిఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామచంద్రపురం మెయిన్ రోడ్‌లో ఆర్‌డిఓ ఆఫీస్ పక్కనగల లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం ఎదురుగా ఉన్న టౌన్ హాల్ నందు ప్రత్యేకంగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని మంత్రి సుభాష్ కార్యాలయం తెలిపింది.

ఈ జాబ్ మేళాలో 18 నుంచి 28 సంవత్సరాలు కలిగిన స్త్రీ అభ్యర్థులకు టెన్త్, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ, బీటెక్, పీజీ చదివిన వారికి బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, తిరుపతిలో 1.8 నుంచి 2.4 ఎల్‌పిఏ వార్షిక వేతనంతో పనిచేసే విధంగా టాటా ఎలక్ట్రానిక్స్, ఫాక్స్ కాన్, విస్టన్, రేమోండ్స్, మదర్ సన్, టిసిఎల్, నియో లింక్, ఫాక్స్ లింక్ కంపెనీలలో ఉద్యోగంలో కొరకు జాబ్ మేళా నిర్వహిం చబడుతుంది. అలాగే స్థానికంగా మహిళల ఉద్యోగాలకొసం లోకల్ జాబ్స్‌తో జాబ్ మేళా కూడా నిర్వహించబడుతుంది. ఈ లోకల్ జాబ్ మేళాలో భాగంగా 25 సంవత్సరాల లోపు పదవ తరగతి చదివి జిడిఏ సర్టిఫికెట్ కలిగిన మహిళా అభ్యర్థులకు జిడి అసిస్టెంట్‌గా, 30 సంవత్సరాల లోపు జీఎన్ఎమ్, బిఎస్సి నర్సింగ్ చదివిన మహిళా అభ్యర్థులకు నర్స్ పోస్టులకు కిమ్స్ హాస్పిటల్ లోనూ; 30 సంవత్సరాల లోపు 10వ తరగతి చదివిన మహిళా అభ్యర్థులకు మోర్, విజేత, విశాల్, డిమార్ట్, విక్టరీ బజార్, వసుధ, క్రోమ్, ట్రెండ్స్ వంటి షాపింగ్ మాల్స్ నందు వివిధ ఉద్యోగాల కొరకు; 35 సంవత్సరాల లోపు బీఫార్మసీ, డి ఫార్మసీ చదివిన మహిళా అభ్యర్థులకు అపోలో ఫార్మసీలో ఫార్మసిస్టులుగాను; 50 సంవత్సరాలు లోపు పదో తరగతి చదివిన మహిళా అభ్యర్థులకు హెచ్‌పిసిఎల్, ఐఓసిఎల్, బిపిసిఎల్, రిటైల్ పెట్రోల్ బంక్ అవుట్‌లెట్‌లో కస్టమర్ అటెండెంట్‌గా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబ డుతు న్నవి. లోకల్ జాబ్స్‌లో ఎంపికైన వారందరూ అమలా పురం, రాజమండ్రి, కాకినాడ, మండపేట, రామచం ద్రపురం, మొత్తంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సుమారు పదివేల నుంచి 15 వేల జీతంతో పనిచేయాల్సి ఉంటుంది. మిగతా వివరాలకు 9515481671 నెంబర్‌లో సంప్రదించగలరు.

## ఇంటి పన్నుల వసూళ్ళు తీరు పరిశీలన - ఎంపిడిఓ



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండల పరిధిలోని అన్ని పంచాయతీలలో ఇంటి పన్నుల వసూళ్ళను పంచాయతీ సెక్రటరీలు, సిబ్బంది, త్వరితగతిన ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు వసూలు చేయాలని పెద్దాపురం కె.వి.సూర్యనారాయణ తెలిపారు. దీనిలో భాగంగా బుధవారం మండలంలో జె.తిమ్మాపురం గ్రామంలో ఇంటి పన్నుల వసూళ్ళ తీరును ఎంపిడిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ పన్నుల వసూళ్ళలో పంచాయతీ సెక్రటరీలు నిర్లక్ష్యం వహించరాదని, అలాగే శానిటేషన్, డోర్ టు డోర్ చెత్త సేకరణ వంటి వాటిపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. దీనిలో భాగంగా ఇంటి పన్నుల వసూళ్ళ తీరుతో పాటు శానిటేషన్, ఎస్.డబ్ల్యు.పి. షెడ్‌ల నిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ వంటివాటిపై పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ సెక్రటరీ జానీఖాన్, పంచాయతీ సిబ్బంది దొరబాబు, తదితరులు ఉన్నారు.

## మానవతా ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు మానవతా సంస్థ ఆధ్వర్యంలో మార్చి 4వ తేదీ బుధవారం పరీక్షా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. విద్యార్థులు పరీక్షలను ఆత్మవిశ్వాసంతో రాయాలనే ఉద్దేశంతో ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్లు, పెన్సిల్స్, ఎరేజర్లు, స్కేల్స్ తదితర అవసరమైన వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గమని రాంబాబు, కొలనువాడ సుబ్బరాజు, అగర్తి సూర్య వెంకటకృష్ణారావు, కె.ఆర్.వి.ఆర్ ప్రసాద్, దాసరి అంజి మరియు హై స్కూల్ హెడ్‌మాస్టర్ యు ఎల్ నాగేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. మానవతా సంస్థ చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

## ఇంటి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి

- ఎంపీడీవో కుమార్



అడ్డతీగల, మేజర్ న్యూస్ : ఏజెన్సీ అడ్డతీగల మండలంలోని 22 పంచాయతీల పరిధిలో పెండింగ్లో ఉన్న ఇంటి పనులను ఈ నెల 15లోగా వసూలు చేయడమే లక్ష్యంగా ప్రత్యేక దృష్టి సారించినట్లు అడ్డతీగల ఎంపీడీవో ఏవివి కుమార్ తెలిపారు అందులో భాగంగా స్వయంగా ఆయన నేతృత్వంలోని పంచాయతీ సిబ్బంది బుధవారం మండల కేంద్రమైన అడ్డతీగల లో ప్రతి ఇంటికి అలాగే ప్రతి దుకాణాన్ని సందర్శించి ఇంటి పన్నులు వసూలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని 22 గ్రామపంచాయతీలలో ఇప్పటివరకు 20 పంచాయతీలు 100% ఇంటి పనులు వసూలు చేయగా అడ్డతీగల 65 శాతం 72% వసూలు చేసినట్లు పేర్కొన్నారు. వసులు చేసినఇంటి పన్నుల ద్వారా ఆయా పంచాయతీల పరిధిలో మౌనిక వసతుల సదుపాయాల కోసం వినియోగిస్తామని పేర్కొన్నారు అందువలన ప్రతి ఒక్కరు ఇంటి పన్నులను విధిగా చెల్లించాలని సూచించారు.

## జి.శరభవరంలో మీ భూమి - మీ హక్కు పట్టాల పంపిణీ

- రాజముద్రతో పట్టాలు రైతుల భూములకు భరోసా



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మీ భూమి –మీ హక్కు పట్టాల పంపిణీ కార్యక్రమం మండలంలోని జి శరభవరం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలోనాయకులు పాల్గొని రాజముద్రతో పట్టాల పంపిణీ రైతుల భూములకు భరోసా అని రైతుల నుద్దేశి ంచి అన్నారు. మారేడుపాక పంచాయతీ జి.శరభ వరం గ్రామ ంలో బుధవారం కూటమి ప్రభుత్వం రాజముద్ర ముద్రించిన నూతన పట్టాదారు పాసుపుస్తకములు 16 మంది రైతులకు ఎం పీపీ గోము వెంకటలక్ష్మి,సర్పంచ్ ఆదిరాజు,మాజీ జడ్పీటీసీ, కూటమి నాయకురాలు కోసూరి బుజ్జిచిన్నాలమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల.రెవెన్యూ ఇన్స్పెక్టర్ శాంతకుమారి,విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ సీతారావు నానాజీ,పీసా కమిటీ సెక్రటరీ కోసూరి వీరబాబు మరియు తెలుగుయువత నాయకులు కించి వెంకటరమణరెడ్డి ,కోసూరి లోవ వీరవెం కటరెడ్డి, బోడోజు వీరభద్రరావు,సాయి తదితరులు మరియు జి .శరభవరం రైతులు,మహిళలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి




పిఠాపురం, మేజర్ న్యూస్ : సైబర్ నేరాల పట్ల మహిళలు అప్రమత్తంగా వుండాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సిహెచ్ ఎస్కే దుర్గాదేవి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి దుర్గారాణి అన్నారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా మహిళా మండలి సమాఖ్య కార్యాలయం నందు మహిళలకు సైబర్ మోసాలు, సైబర్ క్రైమ్ భద్రత, ఆర్థిక సాధికారత మరియు రుణ ప్రచార అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2026 పురస్కరించుకొని జిల్లాస్థాయి మరియు మండల స్థాయిలో ఈనెల 2వ తేదీ 20వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైబర్ సెక్యూరిటీ అంటే మన వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, పాస్వర్డ్ మరియు డిజిటల్ డేటాను రక్షించుకోవడం అని అన్నారు. ఫిషింగ్ మోసాలు, ఓటిపి, నకిలీ లింకులు మరియు వెబ్సైట్లో సోషల్ మీడియా ఖాతాల హ్యాకింగ్, ఆన్లైన్ లోన్లు మరియు ఉద్యోగ, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇలాంటివి ఏమైనా గమనించిన ట్లయితే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసే సమాచారం అందించడం ద్వారా సహాయం పొందవచ్చని అన్నారు. జిల్లా బాలలపరిరక్షణ విభాగం కౌన్సిలర్ దుర్గారాణి మాట్లాడుతూ... ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహించిన మరియు సహకరించిన లేదా వివాహం చేసిన బాల్య వివాహ నిషేధ చట్టం2006 ప్రకారం రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు ఒక లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. పోక్సో చట్టం ప్రకారం కూడా చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఏపీఎం బి.ప్రశాంతి, యూనియన్ బ్యాంక్ పిఠాపురం డిజిటల్ లిటరసీ కౌన్సిలర్లు , ఐసిడిఎస్ సూపర్వైజర్లు జి. వీరలక్ష్మి,బి.ప్రభావతి,కే.సత్యనారాయణమ్మ, ఎం.దేవ కుమారీ, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్‌గా డాక్టర్ మహేష్



అడ్డతీగల, మేజర్ న్యూస్ : ఏజెన్సీ మండల కేంద్రమైన అడ్డతీగలలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి చీఫ్ సూపరిండెంట్ డాక్టర్‌గా పి మహేష్ రెడ్డి బాధ్యతలు స్వీకరి ంచారు. ఇప్పటివరకు ఇదే ఆసుపత్రిలో సూప రిండెంట్‌గా బాధ్యతలు నిర్వహించిన పండా సతీష్ సర్వీస్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ నిమిత్తం వెళ్లడంతో ఆయన స్థానంలో మహేష్ రెడ్డికి బాధ్యతలు అప్పగిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు తయారు చేశారు. మహేష్ రెడ్డి నియామకం పట్ల తోటి సిబ్బందితోపాటు పుర ప్రముఖులు శు భాకాంక్షలు తెలియ జేశారు.

ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్నివేళలా అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అందుబాటులో ఉన్న సిబ్బంది సాయంతో శక్తి వంచన లేకుండా విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు. అలాగే ఆసుపత్రిలో రోగులు సౌకర్యార్థం కావలసిన అన్ని వసతులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి కల్పించే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# రైతుకు భరోసా కల్పించడం ప్రభుత్వ బాధ్యత

**- ఎమ్మెల్యే నల్లమిల్లి**



**అనపర్తి, మేజర్ న్యూస్ :** రైతులకు, రైతు కూలీలకు ప్రభుత్వం అండగా నిలబడి వారికి భరోసా కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని అసెంబ్లీలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ సహకారం కల్పించాలని ,
ప్రకృతి వ్యవసాయంలో ఉన్న సిబ్బందికి జీతాలు పెంచాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. గత ప్రభుత్వము రైతులు తన ధాన్యాన్ని విక్రయించుకోవడానికి ఇబ్బందులు పడేవారిని, ఇప్పుడు రైతులు తమ పండించిన పంటని సజావుగా విక్రయించుకుని 24 గంటల్లోగా డబ్బులు అందుకుంటున్నారని, ఎం ఎస్ పి విషయంలో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కౌలు రైతులు తీవ్ర నష్టాల బారిన పడుతున్నారని, కౌలు రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కౌలు రైతులను సంరక్షించేందుకు ప్రభుత్వం ఏదైనా చర్యలు తీసుకుంటుందా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నామన్నారు. ఆహార ఉత్పత్తులు పెంచాలనే ఉద్దేశ్యంతో పురుగుమందులు, ఎరువుల వాడకాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించి తద్వారా ఆహార ఉత్పత్తులు పెంచడం జరిగిందని, కానీ దానివల్ల నేడు అనారోగ్య పరిస్థితులు ఉత్తమ వుతున్నాయని, ముఖ్యంగా క్యాన్సర్, డయాబెటిస్ తదితర రోగాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహి ంచేందుకు ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటుందో తెలియజేయలని మంత్రి వారిని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా ముందుకు వెళుతున్న నేపథ్యంలో మన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో కేటాయింపు పెంచాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆహార ఉత్పత్తులు చేస్తున్న రైతులకు సరైన మార్కెటింగ్ సహకారం లేదని , ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా గానీ, ప్రైవేటు రిటైల్ భాగస్వామ్యాన్ని పెంచే దిశగా గానీ ఆలోచన చేయాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయంలో ఉన్న సిబ్బందికి జీతాలు పెంచే ప్రతిపాదన ఏదైనా ఉందా అని ప్రభుత్వాన్ని అడిగారు.

## ఆన్‌లైన్ మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

**- ఐసిడిఎస్ సిడిపిఓ..**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** సమాజంలో పెరుగుతున్న డిజిటల్ మోసాలు నేపథ్యంలో మహిళలు ఆర్థిక అక్షరాస్యత పెంచుకోవాలని మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిడిపిఓ ఎం.పూర్ణిమ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మిషన్ శక్తి పేరిట 20 రోజులు అవగాహన కార్యక్రమాలు మార్చ్ 2 నుండి 20 వరకు ఐసిడిఎస్ జగ్గంపేట ప్రాజెక్టులోని మూడు మండలాలలో నిర్వహించారు. అందులో భాగంగానే బుధవారం జగ్గంపేట మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు సైబర్ భద్రత డిజిటల్ అవగాహన పై మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రైవేసి పాటించాలని, అనుమానస్పద లింకులు, ఇమెయిల్, కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలని. తెలియని వారు పంపిన లింక్ లు ఓపెన్ చేయకుండా ఉండాలన్నారు. , ఎవరికీ అయిన ఆన్లైన్ బెదిరింపులు, వేధింపులు జరిగితే సహాయం కోరాలని అన్నారు, ఈ కార్యక్రమం లో ఏపిఎం వై. ఉమా మహేశ్వరరావు, ఎం ఎస్ కె రేవతి, సూపరవైజర్లు సునీత, అమ్మాజీ, మహిళా సంఘము సభ్యులు మరియు అంగన్వాడీ టీచర్ లు పాల్గొన్నారు

## బాలికలకు ఆత్మరక్షణలో శిక్షణ




**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన అడ్డతీగలలో ఉన్న బాలికల ఆశ్రమం పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సన్న హాల్లో భాగంగా ఆత్మ రక్షణ విద్యలో శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు అడ్డతీగల ఎస్సై వినోద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై వినోద్ మాట్లాడుతూ చదువుకునే సమయంలో ఆత్మరక్షణ విద్యల పట్ల శిక్షణ పొందడం వల్ల విపత్కర పరిస్థితుల్లో తమని తాము రక్షించుకునే వీలు కలుగుతుందని ఆశ్రమ పాఠశాల బాలికలకు సూచించారు మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని పేర్కొన్నారు.

## శ్రమయోగి మాన్‌ధన్‌పై అవగాహన



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో శ్రమయోగి మాన్ధాన్, లఘు వ్యాపారి మాన్ధన్ పథకంపై అవగాహన కార్యక్రమం ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ తెలుపుతూ అసంఘటిత కార్మికులకు, వ్యాపారస్తులకు పథకములు, ఏ విధంగా ఉపయోగపడతాయో వివరించి, మండల పరిధిలోని అన్ని గ్రామాలలో విస్తృత ప్రచారం చేసి, పెద్ద ఎత్తున శ్రమయోగి మాన్ధన్, లఘువ్యాపారి మాన్ధన్ పథకంలో చేర్పించవలసినదిగా సూచించారు. లేబర్ ఆఫీసర్ రవి తెలుపుతూ ఈ పథకంలో చేరు కార్మికులకు నెలసరీ ఆదాయం రూ.15వేలు ఉండాలని, 18 నుండి 40 ఏళ్ళ లోపు ఉండాలని, ఇ.ఎస్.ఐ., ఇ.పి.ఎఫ్ లేని వారు అర్హులని, రిక్షా కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ఇటుకల బట్టీ పనివారు, ఇళ్ళల్లో పనిచేసేవారు. బీడి, చుట్టలు తయారుచేసేవారు, మధ్యాహ్న భోజన పథకంలో పనిచేసేవారు అర్హులని తెలిపారు. వీరికి నెలకు రూ.55 నుండి 200 వరకు వయసు బట్టి కట్టి చేరవచ్చునని, 60 సం.లు దాటిన పిదప ఈ పథకంలో చేరిన వార్కి నెలవారీ భరోసా ఫించను రూ.3వేలు అందజేయబడునని ఆయన తెలిపారు. లఘువ్యాపారి మాన్ధన్ పథకంపై వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓ జి.వి.శేఖర్‌రెడ్డి, స్వర్ణ మండల అధికారి వై.శ్రీహరి, ఎపిఎం సూర్యనారాయణ, ఎపిఓ సుధీర్, జెఇ సతీష్ కుమార్, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పింజరీకొండ అటవీప్రాంతంలో పెద్దపులి సంచారం



**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** సూదికొండ అటవీ రేంజ్ పరిధిలోని అడ్డతీగల మండలం పింజరకొండ అటవీ ప్రాంతంలో గత కొన్ని రోజులుగా ఏజెన్సీ వాసులను కలవరపెడుతున్న పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు బుధవారం గుర్తించారు. ఈ మేరకు సబ్ డి ఎఫ్ ఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ గంగవరం మండలం లోని గౌరగుమ్మి, లక్కొండ గ్రామాల సరిహద్దు అటవీ ప్రాంతాలతో పాటు అడ్డతీగల మండలంలోని బడదాం గ్రామ సరిహద్దు అటవీ ప్రాంతాల్లో పెద్దపులి పాదముద్రలు బుధవారం గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే పెద్దపల్లిని కనిపెట్టి బంధించేందుకు తమ నిపుణులైన సిబ్బంది ఎల్లవేళలా పహారా కాస్తున్నట్లు వెల్లడించారు.

## వేట్లపాలెం బాణా సంచా ప్రమాద ఘటనలో మరో ఇద్దరు మృతి



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** మండలం లోని వేట్లపాలెం బాణా సంచా ప్రమాద ఘటనలో బుధవారం మరో ఇద్దరు మృతి చెందారు. సామర్లకోట కుమ్మరి వీధికి చెందిన పల్లపాటి వీర శ్రీనివాస్ (45) మరియు వేట్లపాలెం గ్రామానికి చెందిన చిట్టికల లక్ష్మి (48) మృతి చెందారు.మొత్తం ఇప్పటి వరకు 25 మంది మృతి చెందారు.

## రైతు బజార్ స్వాధీనం...

**- హర్షం వ్యక్తం చేసిన అఖిలపక్షం నాయకులు**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఆక్రమణకు గురైన పిఠాపురం రైతు బజార్‌ను ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. రైతులు తమ ఉత్పత్తులను విక్రయించుకునే లక్ష్యంతో స్థానిక రాజావారి కోటలో నిర్మించిన రైతు బజార్ కొన్ని సమస్యల కారణంగా వినియోగంలో లేకుండా పోయింది. ఇదే అదనుగా భావించిన కొంతమంది అక్రమార్కులు రైతు బజార్ ను తమ సొంత కార్యకలాపాలకు వినియోగించుకుంటున్నారు. రైతు బజార్ ను అక్రమార్కుల చెరనుంచి విడిపించాలని, రైతులకు ఉపయోగపడే విధంగా వినియోగంలోకి తేవాలని అఖిలపక్షం, ప్రజా సంఘాలు, మానవహక్కుల సంఘాలు, పిఠాపురం పుర ప్రజలు అనేక పోరాటాలు చేశారు. అధికారులకు వినతి పత్రాలు అందించారు. బుధవారం జరిగిన మున్సిపల్ అత్యవసర సమావేశంలో సైతం ప్రతిపక్ష నేత అల్లవరపు నగేష్, టీడీపీ కౌన్సిలర్ రాయుడు శీను బాబు మరికొందరు రైతుబజార్ విషయంపై కౌన్సిల్ హాల్లో నేలపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రైతు బజార్ విషయంపై స్పందించిన మున్సిపల్ అధికారులు తక్షణమే సిబ్బందిని పంపించి అఖిలపక్షం నాయకులు కొండేపూడి శంకర్రావు తదితరుల సమక్షంలో రైతు బజార్ లో ఉన్న షట్టర్లకు తాళాలు వేయించారు. రైతు బజార్‌ను తమ సొంత అవసరాలకు వినియోగించుకుంటున్న ఆక్రమణదారుడు అక్కడ ఉన్న వస్తువులను తరలించేందుకు గడువు కోరడంతో... అతనికి సమయం ఇచ్చారు. రైతు బజార్‌ను అధికారులు స్వాధీనం చేసుకోవడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.